డిజిటల్ అరెస్టు అంటే ఏమిటి..?

డిజిటల్ అరెస్టు అనేది అసలు చట్టపరమైన పదం కాదు. ఇది పూర్తిగా మోసగాళ్ల సృష్టి. ఫోన్ కాల్ చేస్తూ, "మీ ఆధార్ నంబర్ నేరంలో ఉపయోగించబడింది", "మీ బ్యాంక్ ఖాతా బ్లాక్ అవుతుంది", "సైబర్ క్రైమ్‌లో మీరు అనుమానితులు" వంటి మాటలతో బాధితులను భయపెట్టడం ఈ మోసం ముఖ్య లక్షణం. తరువాత వీడియో కాల్‌లో తాము పోలీసులు, సీబీఐ అధికారులు, ఆర్బీఐ సిబ్బంది అంటూ నకిలీ యూనిఫాం వేసుకొని కనిపిస్తారు. "మీరు ఇంటి నుంచి బయటికి రావదు ఇది డిజిటల్ అరెస్టు" అని చెప్పి గంటల తరబడి బాధితులను భయాందోళనలకు గురి చేస్తారు. "మీ నిర్దోషిత్వం నిరూపించాలంటే డబ్బును సేఫ్ అకౌంట్‌కి మార్చాలి" అంటూ ప్రజల ఖాతాల్లోని మొత్తాన్ని మొత్తం కాజేస్తారు.

ఈ మోసం ఎలా పనిచేస్తుంది..?

ప్రభుత్వ చిహ్నాలు ఉన్న ఫార్మాట్‌లు పంపిస్తారు. నకిలీ వీడియా కాల్స్, బ్యాడ్జ్‌లు, అధికార పేర్లు వాడుతారు. భయం పుట్టించడమే వీరి మొదటి లక్ష్యం.

- నకిలీ బెదిరింపులు
- పెరుగుతున్న మోసాలు
- భయపెడుతున్న డిజిటల్ అరెస్టులు
- అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సవాల్ విసురుతున్న సైబర్ నేరగాళ్లు

సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందిందో అంతే స్థాయిలో సైబర్ నేరగాళ్లు టెక్నికల్ ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవలి కాలంలో సమాజ మాధ్యమాలు, మొబైల్ ఫోన్ల ద్వారా విస్తారంగా వినిపిస్తున్న పదం 'డిజిటల్ అరెస్టులు'. పేరు కొత్తగా ఉన్నా, మోసం మాత్రం పాత పంథానే. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ నేరగాళ్లు కూడా కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు మోసపోకుండా ఉండేందుకు పోలీసులు కూడా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

- విశాలాంధ్ర-పులివెందుల

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పోలీసులు, సీబీఐ, బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ ద్వారా అరెస్ట్ చేయరు. వీడియో కాల్‌లో అధికారులను చూపించటం 100శాతం నకిలీ. ఏ సంస్థ కూడా 'సేఫ్ అకౌంట్' పేరుతో డబ్బు పంపమని అడగదు. మీ ఆధార్, ఓటర్ ఐడి, బ్యాంక్ ఓటిపి, పిన్ ఎవరికీ చెప్పవద్దు. అనుమానాస్పద కాల్ వస్తే వెంటనే 1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్)కు కంప్లయింట్ చేయాలి. కాల్‌లో ఒత్తిడి, బెదిరింపు, తక్షణ నిర్ణయం తీసుకోమని చెప్పడం మోసగాళ్ల ప్రధాన లక్షణం. వీడియో కాల్‌లను అధికారిక కమ్యూనికేషన్‌గా ఎవరూ ఉపయోగించరు. ఫోన్ నంబర్‌ను ట్రూ కాలర్ లేదా సైబర్ సేఫ్ చెక్ చేయవచ్చు. మీ ఫోన్‌లో స్క్రీన్ షేర్ అడిగితే వెంటనే కాల్ కట్ చేయాలి. ఇది అత్యంత ప్రమాదకరం.

పోలీసులు సూచన

పోలీసులు వివిధ రాష్ట్రాల్లో ప్రజలకు స్పష్టమైన సందేశం ఇస్తున్నారు: "డిజిటల్ అరెస్టు అనే దాన్ని నమ్మవద్దు. పోలీసు స్టేషన్‌కు రావాలని మాత్రమే అంటారు. వీడియో కాల్‌లో అరెస్ట్ చేయరు." సోషల్ మీడియా ద్వారా కూడా ఈ మోసంపై విజ్ఞప్తులు, అవగాహన వీడియోలు విస్తృతంగా పంచుతున్నారు. కావున ప్రజలు సైబర్ నేరగాళ్లు, అపరిచితులు పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 21 నవంబర్ 2025 | 8 పేజీలు

నూతన అక్రిడిటేషన్‌ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు దరఖాస్తులు

విశాలాంధ్ర-రాయచోటి: 2026-27 సంబందించి జిల్లాలో అర్హత కలిగి వున్న వర్కింగ్ జర్నలిస్టులు నూతన అక్రిడిటేషన్ల కొరకు ఆన్ లైన్ వెబ్ సైట్ మీడియారిలేషన్స్.ఏపీ.గోవ్.ఇన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ రెండు దశల్లో ఉంటుందని మొదటి దశలో పాత్రికేయులు పై ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా తమ పేరు, డెసిగ్నేషన్, ఈమెయిల్ అడ్రస్,ఆధార్ నెంబరు,పాస్వర్డ్, ఫోన్ నెంబర్ నమోదు చేసి ఓటిపి ఎంటర్ చేసిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. తదుపరి రెండవ దశలో పాత్రికేయులు ఫోన్ నెంబరు, పాస్వర్డ్ తో లాగిన్ అయ్యి తమ పూర్తి వివరాలతో పాటు సంబంధిత డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తదుపరి అప్లోడ్ చేసిన సంబంధిత పత్రాల డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరిచి, జిరాక్స్ కాపీలను, దరఖాస్తు ప్రతిని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, రాయచోటి కార్యాలయంలో సమర్పించాలని తెలియజేయడమైనది. జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మీడియా మిత్రులకు తెలియజేయడమైనది. రిజిస్ట్రేషన్ సమయంలో నమోదు చేసిన ఈమెయిల్ అడ్రస్, ఫోన్ నెంబరు, పాస్వర్డ్ తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని కోరారు.

స్వచ్ఛ కడపగా తీర్చిదిద్దుదాం

- సమిష్టి కృషితోనే ప్రగతి సాధ్యం - అధికారులతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలో పారిశుధ్యం మెరుగుకు శక్తివంచన లేకుం డా కృషి చేయాలని, స్వచ్ఛ నగర సాధనకు సమిష్టిగా పనిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవిరెడ్డి దిశానిర్దేశం చేశారు. గురువారం నగరంలోని 28వ డివిజన్ మాచుపల్లి బస్టాండ్ పరిధిలో పర్యటిం చారు. అధికారులతో పున:సమీక్షించారు. చెత్తా చెదారాలు, డ్రైనేజీ క్లీనింగ్, వీధుల శుభ్రత, ఇతర సమస్యలపై తీసుకున్న చ ర్యలను ఆరాదీశారు. అదే ప్రాంతంలో అక్ర మ నిర్మాణాల తొలగింపు చర్యలను కూడా ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, భవిష్యత్తులో ఇలా అక్రమంగా నిర్మాణాలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. స్థానికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలు సుకుంటూ, మున్సిపల్ సిబ్బందికి అవసర మైన చోట్ల మరింత శ్రద్ధతో పనులు కొన సాగించాలని సూచించారు.

నగరాన్ని శుభ్రమైనది, ఆరోగ్యవంతమైనది, అభివృద్ధి దిశగా నిలపడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమ ని, "మన కడప - స్వచ్ఛ కడప" కార్యక్ర మం నిరంతరంగా కొనసాగుతుందని మాధవి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం, టిడిపి నగర అధ్యక్షులు మన్సూర్ అహ్మద్, డివిజన్ ఇంచార్జ్ రాఘవ, నగరపాలక సంస్థ సిబ్బంది టిడిపి నాయకులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిఘా నీడలోకి మైదుకూరు పట్టణం

- నాలుగు రోడ్లు ఇక పోలీసుల కనుసన్నల్లోనే

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు డిఎస్పీ కార్యాలయంలో కమాండ కంట్రోల్ రూమ్‌లో 4రోడ్లు 40ప్రాంతాలు 80 కెమెరాలు పోలీస్ ఉన్నతాధికారులు రాయలసీమ డిఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌ల చేతుల మీదుగా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు.డిఐజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టెక్నాలజీ వాడడంలో పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతునదని తెలిపారు. డిపార్ట్మెంట్ నినాదం ఇన్విసిబుల్ పోలీస్ విసిబుల్ పోలీసింగ్ అంటే పోలీస్ కనిపించకున్న తన డ్యూటీ కనిపిస్తే చాలు అని ఆ విధంగా కమాండ్ కంట్రోల్ కార్యాలయం నుండి పట్టణం మొత్తాన్ని డేగ కళ్ళతో పహారా కాస్తుంటారు అని తెలిపారు.ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన 25లక్షల నిధులను తన కష్టార్జితాన్ని కేటాయించి పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరించినందుకు శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల పనితీరును గమనించి ఈ మొత్తం కార్యక్రమాన్ని దగ్గరుండి పూర్తి చేసిన డిఎస్పీ రాజేంద్రనాథ్, పట్టణ సి ఐ కె. రమణారెడ్డి, ఎస్సై చిరంజీవిని ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ విశ్వనాథ్ నచికేత్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి మౌళిక వసతులకు కొన్ని పరిమితులు పరిధులు వుంటాయని అటువంటప్పుడు ఇలా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ లాంటి వారు విధి నిర్వహణకు అవసరమయ్యే వాటిని సమకూర్చడం గొప్ప విషయమని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం తమ పై అధికారి డిఐజి కోయ ప్రవీణ్ చేతులమీదుగా జరగడం అందులో నేను పాల్గొనడం సంతోషం అని పేర్కొన్నారు.స్థానిక శాసనసభ్యుల గురించి ఎస్పీ మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రజల భద్రత పట్ల బాధ్యత తీసుకుని పోలీస్ సిబ్బందికి విధుల నిర్వహణలో ఒక అజేయ అస్త్రం లా ఉపయోగపడే సీసీ కెమెరాల ఏర్పాటుకు సాయం చేయడం మాకు నేరస్థుల ఆట కట్టించడానికి అదనపు శక్తి ఇచ్చినట్లే అని కొనియాడారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు తిరుగులేని గెలుపును అందించిన పట్టణవాసుల భద్రత కోసం కమాండ్ కంట్రోల్ రూమ్ 20లక్షల రూపాయల తన సొంత డబ్బులు కేటాయించడం నా భాద్యతగా భావిస్తున్నానని సవినయంగా తెలిపారు.నాడు 2014-2019లో తెలుగుదేశం ఇంచార్జ్ గా వున్న సమయంలో అప్పటి డీఎస్పీ బి శ్రీనివాసులు అభ్యర్థన మేరకు ఆయన తన సొంత నిధులతో కార్యాలయానికి అవసరమైన ఛాంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు

చేశారు.అలాగే పట్టణంలోని పోలీస్ కార్యాలయాన్ని కూడ నూతనంగా నిర్మించడానికి సీఎం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నా ప్రజలు ధైర్యంగా ప్రశాంతంగా జీవనం సాగించాలన్నదే నా కోరిక అని అందుకోసం నావంతు సహాయ సహకారం అందించడం శాసనసభ్యుడిగా నా కర్తవ్యం అని తెలిపారు. ఈ కమాండ్ కంట్రోల్ ఆలోచన మొదలు నేటి వరకు అనుక్షణం సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి చేసిన కృషిని ఉన్నతధికారుల ముందు గుర్తు చేసి ప్రత్యేకంగా శాసనసభ్యులు అభినందించడం గమనార్హం.ఈ క్రతువు వేద పండితుల ఆశీర్వచనాలు, మేళ తాళాల నడుమ పూజ కార్యక్రమాలతో టెంకాయ కొట్టి డిఎస్పీ రాజేంద్రనాథ్ పర్యవేక్షణలో ప్రారంభోత్సవం అట్టహాసంగా సాగింది.ఈ వేడుకలో మైదుకూరు డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు ఇతర అధికారులు పోలీస్ యంత్రాంగం కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రమణారెడ్డి నేతృత్వంలో ఎటువంటి సమన్వయ లోపం లేకుండా చాక చక్యంగా సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో మరో ఎస్సై సుబ్బారావు ఇతర దిగువ సిబ్బంది సమన్వయతో ఘనంగా జరిగింది.

ముస్లిం హక్కుల సాధన కోసం పాదయాత్ర

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: సమాజంలోని ముస్లిం ల హక్కుల సాధన కో సం డిశంబర్ 1 నం ద్యాల అయ్యాలూరు మిట్ట నుంచి ఉదయం 10 గంటలకు చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్ పిలుపునిచ్చారు. గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ దేశంలో 20 కోట్ల మంది పైగా కలిగిన ముస్లింలలో సామాజిక రాజకీయ చైతన్యం కొరవడి ఆర్థిక పరంగా, విద్యాపరంగా వెను కబడి ఉన్నారన్నారు. ముస్లింలు మురికివా డల్లో దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నా రన్నారు. యుపిఎ హయాంలో ముస్లిం స్థితి గతులపై సమగ్ర అధ్యయనం కోసం ని యమించిన జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ నివేదికలో ముస్లింలు ఎస్సీ, ఎస్టీ లకన్నా దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని నివేదికలను ఇచ్చినా, ఎన్ని ప్రభుత్వాలు మారినా ముస్లింలలో మార్పు లేదన్నారు.

అయ్యప్ప అమలం పూజ

విశాలాంధ్ర-చిట్వేలి: చిట్వేలిలో వెలసిన శ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి మాల ధారణ వేసిన వారి ఆధ్వర్యంలో గురువారం, పడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ప్రత్యేక అలంకారంలో అరటి బొద్దులతో గుడిని నిర్మించారు. అయ్యప్ప స్వాములు అందరికీ అల్పాహార విందును ఏర్పాటు చేసుకున్నారు. అయ్యప్ప భజనతో శివాలయం మారం మోగింది.అయ్యప్ప పూజ చూసేందుకు గ్రామ ప్రజలందరూ ఆలయానికి చేరుకొని అయ్యప్ప పూజలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాల వినియోగాన్ని భక్తులకు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-కడప: మండల కేంద్రమైన వీరపల్లిలోని గ్రంథాలయంలో 58వ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రంథాలయాలకు వెళ్లడం వలన విద్యార్థులకు విజ్ఞానం కలుగుతుందని సూచించారు. విద్యార్థుల నిర్వహించిన డ్రాయింగ్ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ప లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. వారు పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మాసాపేట హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, మార్కెట్ ఉర్దూ ఉన్నత పాఠశాల,దఫేదార్ పల్లి ఉర్దూ హై స్కూల్, కొత్తపల్లి ఉర్దూ హైస్కూల్ లలో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ నమోదు కా ర్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షులు మా ట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారా నికి కృషి చేస్తామన్నారు.అలాగే ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారికి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన టెట్ పరీక్షపై ఉపాధ్యాయులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. టెట్ పరీక్షపై ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లామని, ఉపాధ్యాయులకు నిర్వహించే టెట్ పరీక్షపై సాధ్య సాధ్యాలను సమీక్షించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్ర మంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు మడితాటి నరసింహారెడ్డి, కొండూ రు మురళీమోహన్రాజు, వెంకట్రామరాజు, న ల్లమల రామానుజులు, వాలూనాయక్, పాల గిరి పక్కీరా, రాయచోటి మండల అధ్యక్షులు గోవింద నాగరాజు, ప్రధాన కార్యదర్శి అమ ర్నాథ్, సంబేపల్లి మండల అధ్యక్షులు గొనిపల్లి రెడ్డన్న, మండల నాయకులు నాగరాజు నాయక్, బలరామరాజు, నరేంద్ర, నాగరాజు, శివరామరాజు, ఆసిఫ్, వెంకటరమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్: స్థానిక రవీంద్ర న గర్‌లోని మురాదియా ముస్లిం స్మశాన స్థలాన్ని కబ్జా చేస్తున్న వైనంపై మీడియా ద్వారా ప్రశ్ని స్తూ, సంబంధిత కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు అధి కారులకు ఫిర్యాదు చేసిన స్థానికులు సయ్యద్ అబూ తల్హాపై దాడి చేసి తీవ్రంగా గాయపరి చిన మగ్దూం మౌలానా మొయినుద్దీన్‌తో పాటు మరో 5మందిని కఠినంగా శిక్షించాలని, స్మశా న స్థలాన్ని పరిరక్షించాలని సిపిఐ కడప నగర కార్యదర్శి వెంకట శివ, ఇన్సాఫ్ నేత గౌస్, నగర కార్యవర్గ సభ్యులు పి.మల్లికార్జున డి మాండ్ చేశారు. సోమవారం దుండగుల దాడి లో తీవ్రంగా గాయపడి రిమ్స్‌లో చికిత్స పొం ది రవీంద్ర నగర్‌లో ఇంటికి చేరుకున్న సయ్య ద్ అబూ తల్హాను సిపిఐ, ఇన్సాఫ్ నాయకులు వెంకట శివ, గౌస్, మల్లికార్జున లు గురువా రం పరామర్శించారు. వారు మాట్లాడుతూ కడప నగరం, 41వ డివిజన్ రవీంద్ర నగర్‌లో నగర పాలక సంస్థ, వక్ఫ్ బోర్డు పరిధిలో గల మురాదియా ముస్లిం కమ్యూనిటీ స్మశాన వాటిక స్థలంలో క్రమేపీ కబ్జా చేయడానికి అక్కడ ఉన్న పెద్ద పెద్ద చెట్లను నరికేసి అమ్మేసి విలువైన స్థల దురాక్రమణకు తెగబడటం దా రుణమన్నారు. ఈ ఆక్రమణలపై స్థానిక ప్రజలు కార్పొరేషన్ అధికారులకు, వక్ఫ్ బోర్డు అధికారులకు వినతి పత్రాలు సమర్పించి, మీడియా సమావేశం నిర్వహించిన, స్మశాన స్థల పరిరక్షణలో క్రియాశీలకంగా ఉన్న స్థాని కులు సయ్యద్ అబూ తల్హాపై ఆక్రమణదా రులు మారణాయుధాలతో దాడి చేయడం దు ర్మార్గమన్నారు. దాడి జరిగిన వెంటనే ఫిర్యాదు దారుని స్టేట్మెంట్ రికార్డు చేయడంలోనూ కేసు నమోదు చేయడం లోనూ, హత్యాయత్నం కేసు నమోదు చేయడంలోనూ, నిందితులపై కఠిన చర్యలు చేపట్టడంలోనూ అధికార పార్టీ నేతల ఒత్తిళ్ళ మేరకు తాలూకా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. మురాది యా స్మశానం ఆక్రమణను వెంటనే అరికట్టాల ని, చెట్లను నరికేసి అమ్మేసిన మరియు అబూ తల్హా పై దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని లేకపోతే ఆందోళన తప్పదన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీవో వరప్రసాద్

విశాలాంధ్ర -కడప: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎంపీడీవో వరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత స్థలం ఉంటే సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థలం లేని వారికి కూడా ఒక ఆవాస్ ప్లస్ ఆవాస్ యోజన యాప్ నందు వారి యొక్క వివరములు సచివాలయంలో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ వద్ద ధరకాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈనెల 30 వ తేదీ లోపల లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.ముఖ్యంగా గతంలో హౌసింగ్ నందు ఇంటి నిర్మాణ పనులు చేపట్టిన వారికి ఈ పథకం వర్తించదు అన్నారు. సొంత స్థలం ఉన్నటువంటి లబ్ధిదారులు తమ వెంట భార్యాభర్తల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, నివేశస్థల ధ్రువీకరణ, అనుబంధ పత్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. స్థలం లేని వారు క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

- శాంతినగర్ వీధి మెయిన్ రోడ్డు, డ్రైనేజ్ కాలువను నిర్మించాలి
- సిపిఐ నగర సహాయ కార్యదర్శి శంకర్ నాయక్

విశాలాంధ్ర-కడప రూరల్: 18ఏళ్ల క్రితం కడప నగరపాలక సంస్థలో విలీనమైన పం చాయితీలను అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని వీటికి ప్రత్యేక నిధులు కేటా యించి అభివృద్ధి చేయాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై సిపిఐ సమ భేరిలో భాగంగా శుక్రవారం 4 డివిజన్ శాంతినగర్‌లో స్థానిక మౌలిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా బి శంకర్ నాయక్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో విలీనమైన శాంతినగర్ నగర్ కాలనీ ప్రజల కు పన్నుల భారం తప్ప మౌలిక వసతుల మెరుగుదల లేదన్నారు. రోడ్లు కాలువలు అధ్వాన్నంగా ఉందని, వర్షం వస్తే రోడ్ అంతా మడుగు అవుతుందన్నారు. రోడ్డు మాస్టర్ ప్లాన్ ప్రకారం సిమెంట్ రోడ్డును వెంటనే నిర్మించాలన్నారు. డ్రైనేజీ కాలువలు, వీధిలైట్ల సమస్య, త్రాగునీరు,వాడుకునే నీరు సక్రమంగా సరఫరా లేకపోవడం, పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉండడం వల్ల జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. డివిజన్‌లో సానిటరీ లేక జ్వరాల బారిన పడుతున్నారు దోమల బెడద అధికంగా ఉందన్నారు. మురికి నీరు కాలనీ మధ్యలో నుంచి రోడ్లమీద పారుతున్న, అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం ఉన్నప్పటికీ సంబంధిత నగరపాలక అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం దోమల నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. చాలాచోట్ల వీధి లైట్ల సమస్య ఉందన్నారు. కడప నగర ఈస్ట్ జోన్ పరిధిలో 3 డివిజన్ నుండి 23 వ డివిజన్ వరకు గల ప్రాంతాల్లో ప్రజలు రోజువారి ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 24వ తేదీన సోమవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరిగే ఆందోళనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 4 డివిజన్ సిపిఐ నాయకులు, కామ్రేడ్ బ్రహ్మం, కామ్రేడ్ నర్సమ్మ, స్థానికులు పాలమ్మ, లక్ష్మీదేవి, కుమారి, జయమ్మ, గంగమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్

విశాలాంధ్ర-బద్వేలు: ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.60.000 ఉద్యోగాలలో కేవలం 16 వేల డీఎస్సీ ఉద్యోగాలకే పరిమితమయ్యాయి. మిగతా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల మాటేమిటి అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేలు ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం బద్వేలు పట్టణంలోని సిపిఐ ఆఫీసులో అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ బద్వేలు ఏరియా సమితి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడుగు మస్తాన్ మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వానికి ఏ ఏ ప్రభుత్వ శాఖల్లో ఏ ఏ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి అనే అంశం పైన కూటమి ప్రభుత్వానికి క్లారిటీ లేదు అని వారు అన్నారు. గత ప్రభుత్వం చేసినటువంటి తప్పే కూటమి ప్రభుత్వం కూడా చేస్తుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి యువతను మోసం చేసిందని అధికారం వచ్చాక 16 వేల డీఎస్సీ పోస్టులకే పరిమితమైందని.మిగతా గ్రూప్ 1 గ్రూప్ 2. గ్రూప్ 4 విద్య రంగ ఉద్యోగాలు పోలీస్ డిఫెన్స్ ఉద్యోగాల సంగతేంటి అని. ఉద్యోగాలైనా కల్పిస్తాం లేదా నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఈరోజు నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని వారు అన్నారు. యువత తమ డిగ్రీలను పూర్తిచేసుకుని కూలి పనులు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో దాపరించిందని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలోఇచ్చినటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని, కడపలో ఉక్కు పరిశ్రమహుసే రాష్ట్ర ప్రభుత్వం మరిచిందని బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలంలో ఉన్నటువంటి సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీ నందు 60 శాతం మందికి స్థానికులకే ఉద్యోగాల కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే గత ప్రభుత్వం కి పట్టినగతే కూటమి ప్రభుత్వానికి కూడా పడుతుందని యువత పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఏఐవైఎఫ్ బద్వేల్ ఏరియా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం ఏఐవైఎఫ్ నాయకులు శంకర్, బ్రహ్మం, సుజన్ కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డికి వినాశనం తప్పదు: వైసిపి

విశాలాంధ్ర-పులివెందుల: జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి వినాశనం తప్పదని వైసిపి నాయకులు శపించారు. ఎంపి అవినాష్‌రెడ్డి గుండెల్లో సూదినవుతా అన్న ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. ఆ మేరకు స్థానిక జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వేముల మండల వైసిపి నేత నంద్యాల హేమాద్రిరెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్, వైసిపి సీనియర్ నాయకుడు హాలు గంగాధర్‌రెడ్డి, హృషి కేశవరెడ్డిలు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని రాజకీయ పార్టీలు ఉంటే అన్ని పార్టీల కండువాలు మార్చిన ఊసరవెల్లివి నువ్వు అవినాష్ రెడ్డి గురించి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. నువ్వు సూది నారాయణవా లేక సుత్తి నారాయణవా అనేది నీ ఇంట్లో వాళ్ళనే అడుగు, భూపేష్‌కు ఇచ్చే విలువ కూటమి ప్రభుత్వం నీకు ఇవ్వడం లేదనే ఫ్రస్టేషన్‌లో పిచ్చి పట్టి కారు కూతలు కూయడం మర్యాదకాదన్నారు. వైయస్ భారతి గురించి పదేపదే విషపు కూతలుకూస్తే చరిత్ర హీనుడిగా అయిపోతావు, ఆదినారాయణ రెడ్డి తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. సొంత ఇంట్లో నుంచి సొంత కూటమి లో పార్టీల నాయకుల వరకు శృతిమించిన నీ ఆగడాలతో ప్రతి ఒక్కరి చీత్కారాలతో చీదరింపులతో కచ్చితంగా నువ్వు వినాశనం, విధ్వంసం కాక తప్పదన్నారు. ఆర్టీపీపీ ఫ్లయాష్, అదానీ, సెయిల్ కంపెనీలలో మోటార్లు, జనరేటర్ దొంగతనాలు, తాళ్ళప్రొద్దటూరులో పోలీస్‌స్టేషన్‌కు కేటాయించిన కోట్ల విలువ చేసే స్థలాన్ని కబ్జా చేయడం పలు సిమెంట్ ఫ్యాక్టరీలలో, కాంట్రాక్టర్ల దగ్గర నువ్వు, నీ అనుచరులు దందాలకు, కమిషన్‌ల కోసం కక్కుర్తి పడి దాడులు చేసే నీకు అవినాష్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. పులివెందుల ప్రజల గురించి పులివెందుల ప్రాంతం గురించి పదే పదే హేళనగా మాట్లాడే నువ్వు మొన్న ర్యాలీకి వచ్చిన జనాన్ని చూసి భయంతో పులివెందుల వాళ్ళు మంచి వాళ్ళు గొప్పవాళ్ళు అంటూ యూ టర్న్ రాజకీయాలు చేస్తున్నావ్ వైయస్ కుటుంబం పులివెందుల ప్రజలు వేరు వేరు కాదు, నీకు దమ్ము లేకనే పులివెందుల ప్రజలను బూత్‌ల్లోకి రాకుండా ప్రజల ఓట్లు దొంగలించి జెడ్పీ గెలిచామని సంబరాల కంటే రాష్ట్ర స్థాయిలో ఇలాంటి గెలుపు ఎందుకని అవమానాలు ఎదుర్కొన్నారన్నారు. ఈ సారి వచ్చే ఎన్నికల్లో పులివెందుల ప్రజలు మీకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ చూసి పులివెందులలో అడుగు పెట్టడమే కాదు పులివెందుల పేరు ఎత్తాలన్న భయపడే విధంగా గుణపాఠం చెబుతానమన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన హరినాథ్

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలోని సిగొల్లపల్లి పంచాయతీలో రెక్కల బండి గ్రామంలో ఇటీవల జనసేన కార్యకర్త నాగరాజు మరణించిన విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న నియోజవర్గ జనసేన నాయకులు సద్దికూటి ఆ కుటుంబం వీధిన పడకుండా తన వంతు సాయంగా రూ.15 వేలను ఆ కుటుంబంలోని అతని భార్యకు అందజేశారు. నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ కార్యకర్తలకు భరోసా కల్పించారు. అనంతరం కల్చర్ల పంచాయతీలో వడ్డేపల్లి గ్రామంలో రోడ్డు సమస్యను అతని దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. మండలాధ్యక్షుడు నల్లకుంట్ల శంకర, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం: పుస్తక పఠనం అలవర్చుకోవాలని హెచ్ఎం వనజారెడ్డి అన్నారు. గురువారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నీలకంఠరావుపేట పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం స్థానిక వెంకటేశ్వర హైస్కూల్‌లో పిల్లలకు చిత్రలేఖనం వ్యాసరచన వ్యాక్రీత్వ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందజేశారు. వెంకటేశ్వర హైస్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రంథాలయ ఉద్యోగి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ శవం లభ్యం

విశాలాంధ్ర-చెన్నూరు: మండల పరిధిలోని అలంఖాన్‌పల్లె ఇర్కాన్‌సర్కిల్ వద్ద ఉన్న కేసీకెనాల్‌లో గుర్తుతెలియని మహిళ శవం లభించిందని స్థానిక సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఇర్కాన్ సర్కిల్ వద్ద వున్న కేసీకెనాల్‌లో బ్రిడ్జి కింద మహిళ శవం ఉన్నట్లు గుర్తించి అలంఖాన్ పల్లె వీఆర్ఓ సుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. చనిపోయిన మహిళలకు 35 నుండి 40 ఏళ్ల మధ్య వయసు ఉంటుందని చనిపోయి దాదాపు మూడు వారాలు అయి ఉండవచ్చని ఆయన తెలిపారు. ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని మృతదేహంపై ముక్కుపుడక, రెండు చేతులకు ఎరుపు రంగు మట్టిగాజులు, రెండు కాళ్లకు వెండి పట్టీలు ఉన్నాయని ఎవరైనా సమాచారం తెలిస్తే చెన్నూరు పోలీసుస్టేషన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

వైద్యాధికారులకు సాన్స్ ప్రోగ్రామ్‌పై ఒరియెంటెషన్ ట్రైనింగ్



విశాలాంధ్ర-కడప: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు సాన్స్ ప్రోగ్రామ్‌పై ఒరియెంటెషన్ ట్రైనింగ్ నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు అధ్యక్షతన, డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ జిల్లా ఇమ్యూనైజషన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు సాన్స్ ప్రోగ్రాంపై ఒరియంటేషన్ ట్రైనింగ్ నిర్వహించారు. సాన్స్ అనగా నిమోనియాను విజయవంతంగా తటస్తం చేయడానికి సామాజిక అవగాహన వలన పిల్లలలో న్యూమోనియాను తగ్గించడానికి ఉద్దేశించబడినదని అధికారులు తెలిపారు. సమావేశంలో ఎయిడ్స్ లెప్రసీ డాక్టర్ రవి బాబు, చిన్నపిల్ల డాక్టర్ డాక్టర్ ఖలీల్, ఆర్‌బి.స.కె. డాక్టర్ ప్రవీణ్ వైద్యాధికారులు, హెచ్ఈఈ ఓడి, రమణమ్మ, యూఐపి మునిరెడ్డి, సిహెచ్ఓ రాధాకృష్ణారెడ్డి, డీప్యూటీ హెచ్ఈఓ కుమారి, ఫార్మసిస్ట్ సత్యవతి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ

విశాలాంధ్ర-కడప: సీఎం సహాయనిధి పేదలకు వరం అనని టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం రాజంపేట టిడిపి పార్లమెంటు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. మేడా అంకమ్మకు రూ.76,736, నర్సాపురం యానాదయ్యకు 56,441, ఆవుల లక్ష్మీదేవికి 13,350, షేక్ పారిజాన్‌కు 1,43,502, డేరంగుల లక్ష్మీదేవికీ 41,400, తప్పేన రామయ్యకు 11,000, షేక్ మస్తాన్ డెత్/ షేక్ రహమత్ బికి 29,162, రెహమాన్ ఇషాక్ 76,358, కందుకూరి శ్రీనివాసాచారి 27,219, చౌడమ్ మహేశ్వర్‌కు రూ.35,000, కాలూరి అమీర్ భాషకు రూ.85,000, అక్క రాజు పార్థసారథికి రూ. 18,000, వెలిగండ్ల నాగమణికి రూ. 66,935, బండారు కృష్ణయ్యకు రూ.80,000, మాస సావిత్రమ్మకు రూ.25,000, పెద్దినేని శ్రీరాములుకు రూ.1,00,567, సోమర్ మల్లేషమ్మకు రూ.81,000, లక్ష్మాపురం నాగజ్యోతికి రూ.25,000, భీమిశెట్టి ఆదిలక్ష్మికి రూ.1,50,843, నాగలపాటి శంకరమ్మకు రూ.25,000 గార్లకు సంబంధించి రూ 11,67,513ల చెక్కులను పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, యూనిట్ ఇంచార్జ్ తేజాల ఆనంద్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రాంనగర్ నరసింహ, పాండురాజు, సిద్ధవటం నాగ మునిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్లు, దాసరి కళాధర్, ఎన్.సురేందర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో ఉషాకిరణ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వేంపల్లి: భగవాన్ శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సత్యసాయి సేవా సమితి వేంపల్లి శాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలిపారు. సిఎస్ మహమ్మద్ ఇంతియాజ్, వెంకట ఉష, వెంకట లోహిత మండల స్థాయిలో ప్రతిభ కనబరచగా, గీతిక, హర్షిత, కౌశిక, దివిజ, నీరజ్‌కుమార్ రెడ్డి పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచి నిర్వాహకులచే జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని పొందినట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

పుల్లయ్యకి అభినందనలు తెలియజేసిన ఎన్జీఓ నాయకులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: ఎస్టీయు 79వ కడప జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నికైన పుల్లయ్యని బద్వేలు తాలుకా ఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షులు సాధు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కె.బాలుడుసన్మానించారు. పోరుమామిళ్లలోని సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్ నందు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ పుల్లయ్య ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందు ఉంటూ ఫ్యాప్టో, సంఘాలు పిలుపు నిచ్చే ధర్నా, నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ, సంఘ పురోభివృద్ధికి పాటు పడుతూ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధి, అంకితబావం కలిగి పరిష్కరంచేవాడని, ఇలాంటి వ్యక్తిని రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. సన్మాన గ్రహీత పుల్లయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నుకునేందుకు సహకరించిన పోరుమామిళ్ల మండల కార్యవర్గ సభ్యులు, రీజియన్ నాయకులు, జిల్లా, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వృత్తి పరమైన ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తెచ్చిన యెడల జిల్లా, రాష్ట్ర నాయకత్వం సహకారం తీసుకొని సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి మేర కృషి చేసి సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేసి,ప్రస్తుతం ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి 12వ ఆలస్యమౌతున్న దృష్ట్యా మధ్యంతర బృతిని వెంటనే 30% ప్రకటించాలని, 2003 ఉపాధ్యాయులకు మెమో నెం. 57 అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో మునెయ్య-ఉపాధ్యాయులు జయరాములు, వెంకటరామయ్య, లక్ష్మిరెడ్డి, శిరీష్, రాజారెడ్డి, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-గాలివీడు: విక్రమాదిత్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అభివృద్ధి కోసం రాష్ట్ర దాసరి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ మారువేణి ఆనంద్‌కుమార్ రూ.10వేల విరాళంగా అందించారు. గురుకులంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో మెరిట్ విద్యార్థులను ఆయన సత్కరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.21,19,232 విలువైన చెక్కులను 60మంది లబ్ధిదారులకు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి గురువారం అందజేశారు. పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని భూపేష్ పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి సూర్య పెద్దిరాజుతో పాటు పాపిరెడ్డి, కొండయ్య నాయకులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో స్థానిక శాఖ గ్రంథాలయ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసర చన, వకృత్వ, కోకో, వాలీబాల్, కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఎంఈఓ-2 రామాంజనేయ రెడ్డి చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. గ్రంథాలయ నిర్వాహకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి: పీడీ

విశాలాంధ్ర-రామాపురం: ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని డ్వామా పీడీ వెంకటరత్నం అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూలీల సంఖ్యను పెంచాలని నాణ్యతగా పనులు చేపట్టాలని అన్నారు. మండల వ్యాప్తంగా 800మంది కూలీలు పనిచేస్తున్నారని వివరించారు. నీలకంఠరావు పేట గ్రామంలో 120మంది కూలీలు పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన అదే గ్రామానికి చెందిన రైతు చిన్న వెంకటేసులు సంబంధించిన మామిడి తోటలను ఆయన పరిశీలించారు. ఉపసర్పంచ్ మహబూబ్ బాషా కూలీలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఏపీఓ పెంచలయ్య, ఈసి ఓబులేసు, టిఏ కళావతి ఎఫ్ఏ పెంచల్ రెడ్డి, ఉపసర్పంచ్ మహబూబ్ బాషా, నియాజ్, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మహిళల చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-ముద్దనూరు: నేడు సమాజంలో నానాటికి పెరుగుతున్న మహిళలు దాడులను నియంత్రించాలంటే రక్షణ చట్టాలపై అవగాహన అవసరమని సిఐ దస్తగిరి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళల చట్టాలపై అవగాహన నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ఆపద ఎదురైతే పోలీసు వారి నుండి రక్షణ ఏ విధంగా పొందవచ్చు అనేది అవగాహన కల్పించి వారిని చైతన్య వంతులను చేసినప్పుడు మాత్రమే సాధ్యమని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మహిళా చట్టాలు, చిన్నారుల రక్షణ చట్టాలు సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అవగాహన నిర్వహించామన్నారు.

ఘనంగా నందీశ్వరుడికి అభిషేకం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: స్థానిక కడప రోడ్డు లోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి రోజు అమావాస్యను పురస్కరించుకొని ఆలయంలోని నందీశ్వరుడికి, స్వామివారికి ప్రదోష కాలంలో నువ్వుల నూనెతో అభిషేకం, అలంకరణ జరిగింది. కార్తీక మాస అనే పద్యంలో ఈ ఆలయంలో పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు అయ్యలూరు కిరణ్ కుమార్ శర్మ సారథ్యంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగల నిర్వహించారు. ఆలయ పాలక మండలి సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-రామాపురం: పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో జాషువా అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సుస్థిర అభివృద్ధిలో భాగంగా పరిశుభ్రతమైన అర్హత కలిగిన గ్రామాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రస్తుత సీజన్లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకొని విధులలో చెత్తా చెదారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంబీఏ స్కాలర్ చాట్ల ఉమాదేవికి డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ స్కాలర్ చాట్ల ఉమాదేవికి వైవియూ డాక్ట రేట్‌ను ప్రకటించింది. స్కాలర్ ఉమాదేవి ఆ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ సరిత పర్య వేక్షణలో "ఆర్థిక చేరికలో వాణిజ్య బ్యాంకుల పాత్ర: ఒక తులనాత్మక అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని విశ్వ విద్యాలయానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకం మేరకు నియమితులైన పరీక్షకుల బోర్డు అలానే వైవా వోస్ కమిటీ సిఫార్సుల ఆధారంగా ఉమాదేవి థీసిస్ డాక్టరేట్‌నకు అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్.వి కృష్ణారావు స్కాలర్ ఉమాదేవికి పీహెచ్డీ నోటిఫికేషన్‌ను ప్రకటించారు. ఈమె రాసిన రీసెర్చ్ పేపర్లు అంతర్జాతీయ జర్నల్స్ స్కోపస్, యూజీసీ కేర్ లిస్ట్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఉమాదేవిని అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు అభినందించారు.

సమస్యల పరిష్కారమే చైతన్య వేదిక లక్ష్యం

విశాలాంధ్ర-వేంపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణ కుటుంబాల సమస్యలు ను ప్రభుత్వ దృష్టికి తీసుకోనిపోయి వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే చైతన్య వేదిక లక్ష్యం అని బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు పీవీయెస్ ప్రసాదరావు సూగురు రఘునాథరావు లు తెలిపారు. వేంపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికలులో తెలుగుదేశం గెలుపు కోసం రాష్ట్రంలో కృషి చేసిన నాయకులుతో బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకుడు డొక్కా జగన్నాధం బాబు సిరిపురం శ్రీధర్ శర్మలు 2014నవంబర్ 20వ తేదీన గుంటూరులో సమావేశం ఏర్పాటు చేసారని నేటికీ పుష్కర కాలం అయిందని నేటి వరకు బ్రాహ్మణ సమస్య లు ధ్యేయం గా తెలుగుదేశం గెలుపే లక్ష్యం గా బ్రాహ్మణ చైతన్య వేదిక పని చేస్తూ వున్నదని అన్నారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్న కూటమి ప్రభుత్వానికి బ్రాహ్మణులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బ్రాహ్మణ కుటుంబాలకు ప్రస్తుత ప్రభుత్వం లోనే మేలు జరుగుతుందని వారు తెలిపారు.

ఉపకరణం.. దివ్యాంగుల స్వతంత్ర జీవితానికి వరం

విశాలాంధ్ర-పులివెందుల: ఉపకరణం దివ్యాంగుల స్వతంత్ర జీవితానికి వరమని సమగ్రశిక్ష సహి విద్యా విభాగం కడప జిల్లా కో ఆర్డినేటర్ రమణమూర్తి అన్నారు. అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు కృత్రిమఅవయవాలు, త్రిచక్ర వాహనాలు, శ్రవణయంత్రాలు తదితర సహాయ ఉపకరణాలు వరం లాంటివని, ఒక ప్రదేశం నుండి మరోప్రదేశానికి ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారి సంస్థ సహకారంతో సమగ్ర శిక్ష, సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని రమణ ప్పసత్రం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సహాయ పరికరాల నిర్ధారణ శిబిరానికి అధ్యక్షత వహించిన రమణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులతో కలిసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో అలింకో సంస్థ వైద్యనిపుణులు, సమగ్ర శిక్ష సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి, పులివెందుల మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖరరావు, రామానాయుడు, దివ్యాంగుల ప్రత్యేక విద్యా సహాయకులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, సమగ్ర శిక్ష సిబ్బంది మమత, నరసయ్య, వివిధ మండలాల సహిత విద్యా రిసోర్స్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మెనూ తప్పనిసరి పాటించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా అందించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలని విద్యార్థులకు అన్యాయం జరిగితే ఎంతటి వారిపైన చర్యలు తప్పవని మండల అభివృద్ధి అధికారి, రామచంద్రరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కందిమల్లయపల్లె పాఠశాలను మధ్యాహ్న భోజనాన్ని ఆస్మిక తనిఖీ చేశారు. ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థుల ద్వారా పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలన చేశారు. టాయిలెట్ రూమ్‌లను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, ఏఓ నరసయ్య, సిబ్బంది, పంచాయతీరాజ్ శాఖ అధికారి ఆమోస్ పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి

విశాలాంధ్ర-బద్వేలు: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి పూర్తిగా వెసులుబాటు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బద్వేలులోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారికి టెట్ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలన్నారు. దీని కోసం సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు ప్రకటించిందని, అయితే ఇంతవరకు రివ్యూ పిటిషన్ వేయలే దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వెంటనే రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంతో కూడా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జనవరి 29న టెట్ తో పాటు పలు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. యుటిఎఫ్ బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరదాసరి క్రిస్టఫర్, ఎస్.ఎం.డి.గౌస్ పాల్గొన్నారు.

స్వామిత్వపై గ్రామసభ నిర్వహణ

విశాలాంధ్ర-వేంపల్లి: మండలంలోని అలవలపాడు రెవెన్యూ గ్రామ పరిధిలోని అలవలపాడు, చెర్లోపల్లి గ్రామాల్లో స్వామిత్వ పథకానికి సంబంధించి గురువారం గ్రామసభను సజావుగా నిర్వహించారు. స్వామిత్వ కార్యక్రమం కింద గ్రామకంఠంలోని గృహ నిర్మాణ స్థలాల పరిమాణాలు, భూసర్వే, మ్యాపింగ్, డ్రోన్ సర్వే వివరాలు, అలాగే ప్రతి కుటుంబానికి జారీ చేయబడే ప్రాపర్టీ కార్డుల అవసరం, ప్రాధాన్యతపై అధికారులు గ్రామస్తులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఎంపీడీఓ కుళ్లాయమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ రాం మోహన్ రెడ్డి, మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల(అబాది) ఆస్తులపై స్పష్టమైన యాజమాన్యాన్ని స్థాపించడం వైపు స్వామిత్వ పథకం ఒక సంస్కరణాత్మక అడుగు" అని తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా గ్రామ భూభాగాన్ని ఖచ్చితంగా మ్యాప్ చేసి, ప్రతి గృహ యజమానికి 'హక్కుల రికార్డు' అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా గ్రామస్తులకు చట్టబద్ధమైన యాజమాన్య కార్డులు జారీ చేయబడతాయని వివరించారు. పంచాయతీ కార్యదర్శి నాగార్జున, సర్పంచ్ లక్షుమ్మ, ఎంపీటీసీ రమణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ క్యాంపుల ఏర్పాటు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని ప్రతి సచివాలయం పరిధిలో ఆధార్ సెంటర్ ను ఏర్పాట్లను చేస్తామని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఉన్నఅన్ని సచివాలయాల్లో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఆధార్ కార్డులలో తప్పులను సరిదిద్దేందుకు అవకాశం ఉందన్నారు. ఆధార్ కార్డుతో పని వారికి కూడా ఆధార్ ఫింగర్ ప్రింట్ వంటి సరిచేసుకోవచ్చని అన్నారు. అందుబాటులోనే ఆధార్ సెంటర్ ఉంటుందని ప్రజలు ఆధార్ సెంటర్ ద్వారా వినియోగించుకోవాలని అన్నారు. అందులో భాగంగానే తోట్లపల్లి సచివాలయంలో ఆధార్ సెంటర్‌ను పరిశీలన చేసి సిబ్బందికి పలు సూచనలను తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్: బీటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ ఉద్దేశమని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన వినతులను స్వీకరించి వారి సమస్యలను పరిష్కార దిశగా చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పట్ల స్పందించడం ప్రజా ప్రతినిధిగా తమ కర్తవ్యం అన్నారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం అందిస్తామని బిలెక్ రవి వెల్లడించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక గ్రంథాలయంలో వారం రోజులు పాటు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గురువారం గురువారం పులివెందుల శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (అహోబిలాపురం)లో విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా పులివెందుల మండల విద్యా శాఖ అధికారి చంద్ర శేఖర్ రావు, మండల విద్యా శాఖ అధికారి -2 రామా నాయుడులు విచ్చేసి విద్యార్థులకు గ్రంథాలయాల విశిష్టత, ఉపయోగాలు గురించి చక్కగా వివరించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం ఎంఈవోలను సత్కరించారు. గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి, ఉపాద్యాయులు ప్రసాద్, లక్ష్మి రెడ్డి, అశోక్, అన్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-వేముల: స్థానిక శాఖ గ్రంథాలయం వేములలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ వారం రోజుల పాటు నిర్వహించిన వ్యాస రచన పోటీలు చిత్రలేఖన పోటీలు మ్యూజికల్ చైర్స్ క్యారమ్స్ మొదలగు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధులుగా ఎంపీపీమెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ దాదా పీర్ మహేశ్వర్ రెడ్డి రాజశేఖర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు గ్రంథాలయ అధికారి నారు బోయిన గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోని విజ్ఞానమంత గ్రంథాలయంలోని ఇమిడి ఉంటుందని కాబట్టి చిన్నతనం నుండే గ్రంథాలయాలను ఉపయోగించుకుని ప్రయోజకులు కావాలని పూర్వం పెద్దపెద్ద నాయకులు ఇలా గ్రంథాలయాలను ఉపయోగించుకుని గొప్పవారు అయ్యారని ఆ కాలంలో గ్రంథాలయాలు జమీందారుల దగ్గర దేవాలయాల్లో పెద్దపెద్ద నగరాలలో మాత్రమే ఉండేవని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయుడు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ పుస్తకాలతో పాటు పుస్తక పరిజ్ఞానం చాలా అవసరమని కావున ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలొ పాఠకులు వలి ఆటోషామీర్ గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వస్త్ర దుకాణాలలో సంతకాలు సేకరిస్తున్న రాచమల్లు

విశాలాంధ్ర-పొద్దుటూరు: మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వస్త్ర భారతి, వివేకానంద క్లాత్ మార్కెట్ మరియు పలు వస్త్ర దుకాణాలలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సంతకాల సేకరణలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో వేదవ్యాస విద్యార్థికి రజతం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప వైవియూ ఆధ్వర్యంలో 19వ తేదీన బుధవారం నాడు బద్వేలు బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కాలేజిలో జరిగిన అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ సింగిల్స్ పోటీలలో శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాల తొలి సంవత్సరం విద్యార్థి పి.భరత్, రాజేశ్ రెండో బహుమతి సాధించాడు. విజేతగా నిలిచిన ఆయనకు రజత పతకం, సర్టిఫికేట్, అలాగే రూ.500 నగదు బహుమతి లభించాయి. ఈ విజయాన్ని కళాశాల కరస్పాండెంట్ యల్.నాగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో అభినందించారు. భరత్ రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి ప్రతిభను అభినందిస్తూ కళాశాల ప్రెసిడెంట్ జి. సుదర్శన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కె. నాగరాజ, వి.రామలక్ష్మిరెడ్డి, ఎస్.పి. యాసిన్, అలాగే అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారోత్స వాలు సందర్భముగ ముఖ్య అతిథులుగా సబ్ రిజిస్టర్ ఎస్.టీ. ఓ తిరుపతి స్వామి మరియు కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు, అనిబి సెంట్ మున్సిపల్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గీత, సామాజిక రచయితలు గజ్జల వెంకటేశ్వర రెడ్డి, జింకా సుబ్రహ్మణ్యం, తాళ్ళామాపురం రిటైర్డ్ హెచ్ఎం గోపీనాథ్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ చాడా మునిశేఖర్ రెడ్డి, జెవివి కన్వీనర్ చంద్రశేఖర రావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్.టి.ఓ తిరుపతి స్వామి మాట్లాడుతూ గ్రంథాలయానికి వస్తే క్రమశిక్షణ అలబడుతుందని, నాలెడ్జ్ అక్వైర్ చేసుకోవడానికి వీలవుతుందని అలాగే టెంపుల్ కి వెళ్తే గొప్ప వారు అవుతారో లేదో తెలియదు కానీ లైబ్రరీకి వెళ్తే కచ్చితంగా గొప్ప వారుగా, మేధావులుగా తప్పకుండా అవుతారని తెలిపారు. కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు గారు మాట్లాడుతూ విజయం సాధించాలంటే కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి, కాలాన్ని వృధా చేసుకునేవారు ఎప్పటికీ అభివృద్ధి చెందరని అన్నారు. రిటైర్డ్ హెచ్ఎం గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, బయట దొరికే విషపూరితమైన ఆహార పదార్థాలు అలాగే రంగులు వేసి చేసేటువంటి ఆహార పదార్థాలు తినకూడదన్నారు. అనంతరం వివిధ చివరగా గ్రంథాలయ వారోత్సవాలలో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, జిరాఫీ చెస్, రిటన్ క్విజ్, వక్తృత్వ పోటీ తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారిని, టి.తిరుపతమ్మ, గ్రంథాలయ హెల్పర్ నాగలక్ష్మి, దేవిలు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని తెలుగు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయవరం విద్యార్థి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మసముద్రం తెలుగు ద్వితీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ తిమ్మసముద్రం తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, హరికుమార్, నరసింహ, శంకర్ నాయక్, దేవల నాయక్, మణికంఠ, వెంకటరమణ, మహబూబ్ బాషా,సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ నాయక్, పాల్గొన్నారు. ఈ పోటీలో విజేతలకు బహుమతులు ఈనెల 30వ తేదీన మానవతా నెలవారీ సమావేశంలో రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు మహబూబ్ బాషా బహుమతులు అందజేస్తారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు గుర్తింపు

విశాలాంధ్ర - సుండుపల్లె : రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి, లోని. (లేప్రోసి)కుష్టి వ్యాధి సర్వేని వైద్యులు రూబీన రవికుమార్ లు తనిఖీ చేసారు. వైద్య సిబ్బంది ఆశా కార్యకర్త ఇంటి ఇంటికి వెళ్లి స్పర్శ జ్ఞానం లేని పొడలను గుర్తించాలని అనుమానం ఉన్నవాళ్లను. రాయవరం ఆరోగ్య కేంద్రానికి పంపాలని. వ్యాది నిర్ధారణ అయితే.6 నెలల నుండి 12 నెలలలు ఉచితంగా మందులు ఇస్తారని చెప్పారు.అనంతరం ఆసుపత్రికి వచ్చిన అనుమానిత కేసులను రాయవరం వైద్యులు రూబీనా,రవికుమార్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్ ఈ ఓ వీరనారాయణ ఏ.ఎన్ ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రహరీ, అదనపు గదులు నిర్మించాలి

విశాలాంధ్ర-కొండాపురం: సీఎంఆర్ కాలనీలో ఆదర్శ పాఠశాల కలదు. ఇందులో 84 మంది విద్యార్థులు కలరు. ఇక్కడ ఉండే పాఠశాల రెండు భాగాలుగా జాతీయ రహదారికి ఇరువైపులా ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు పాఠశాల జాతీయ రహదారికి పక్కనే ఉండడంతో పాటు కాలనీకి వెళ్ళడానికి కూడా రోడ్డు మార్గం ఉండడంతో ఈ మార్గం గుండా నిత్యం ద్విచక్ర వాహనాలు వెళుతుంటాయని సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకుడు నాగ సుబ్బరాయుడు, ఏఐటియుసి మండల అధ్యక్షులు సుబ్బారావు ఆధ్వర్యంలో ఎంఐడీవో నాగప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు నాలుగు అదనపు గదులు కేటాయించి పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. పాఠశాల వద్ద నీరు నిల్వ ఉండడంతో పిల్లలకు ఇబ్బందిగా ఉందని వెంటనే నీరు నిల్వ లేకుండా చూడాలని కోరారు.

ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏ.పీ. ఎన్.జి. జి.ఓ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా బీసీ సామాజిక వర్గానికి చెందిన జె.రామసుబ్బయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రముఖ నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ వెంకట కృష్ణయ్య యాదవ్, రాష్ట్ర గౌరవ సలహాదారులు నాగమల్ల శంకర్, కడప జిల్లా ఉపాధ్యక్షులు కాలే దేవానంద్, ముఖ్య సలహాదారు లు కురువ పుల్లయ్య, కమిటీ సభ్యులు తెల్లదాల వెంకటరమణ యాదవ్, పెద్దన్న యాదవ్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణంలోని పద్మావతి నగర్‌లో గ్రంథాలయం కార్యాలయం పక్కన కూలడానికి విద్యుత్ స్తంభం సిద్ధంగా ఉంది. అనునిత్యం సంచారంతో పాటు వివిధ వాహనాలు రాకపోకలు గ్రంథాలయానికి అనేకా మంది పాఠకులు విచ్చేస్తుంటారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారే గాని అందులో అతి పురాతనమైన విద్యుత్ స్తంభంకు తీగలు కూడా అలుముకుని ఉన్నాయి కింది భాగాన విద్యుత్ స్తంభం పడిపోయే ప్రమాదం ఉంది. విపత్తు స్తంభం సంభవించక ముందే విద్యుత్ అధికారులు స్పందించి ఆ విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం బాల బాలికల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎన్. ఉమాదేవి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సంద్భంగా గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రధానోపాధ్యా యులు గుర్రప్ప, జింకా సుబ్రమణ్యంల చేతుల మీదుగా బహుమతులు అంద జేశారు.

మున్సిపల్ క్యాంటీన్‌లో మాంసాహార విక్రయాలు ఆపాలి

కమిషనర్ కు టీడీపీ నాయకుల వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ పార్కులో క్యాంటీన్ నిర్వహించే కాంట్రాక్టర్ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా క్యాంటీన్‌లో మాంసాహార వంటకాలను విక్రయిస్తూ మహాత్మా గాంధీ సిద్ధాంతాల ను అపహాస్యంచేస్తున్నాడని, కావున మున్సిపల్ క్యాంటీన్ లో మాంసాహార విక్రయాలు ఆపాలని, క్యాంటీన్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట గ్రంథాలయం శాఖలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి కే.హరి కృష్ణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. అనంతరం గ్రంధా లయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ పాటకుడు జి.మల్లారెడ్డి పదిమంది విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం ఇప్పించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భారతి, శైలజ మరియు నిర్వాహకులు పి వెంకట రవి, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణలో జంగమయ్య

విశాలాంధ్ర-పొద్దుటూరు: మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయకూడదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా గురువారం స్థానిక వస్త్ర భారతి క్లాత్ మార్కెట్ లో వైసీపీ బీసీ మండల ఉపాధ్యక్షులు నల్లదేశి జంగమయ్య యాదవ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మధ్య, తరగతి విద్యార్థులు సైతం వైద్య విద్యను అభ్యసించాలని జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్ష పండులా చేయాలని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడం దారుణం అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం కాకుండా వైసీపీ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆదేశానుసారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వనం చిన్న గంగాధర్ పాల్గొన్నారు.

తీవ్ర సాంకేతిక లోపాలతో ఎస్వీయూ ఫీజు మాడ్యూల్

విశాలాంధ్ర- పీలేరు : ఎస్వీ విశ్వవిద్యాలయం యూజీ ఆన్లైన్ పరీక్ష ఫీజు మాడ్యూల్ కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం స్థానిక పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఎస్వీయూలో నవంబర్ 2025 యూజీ 3వ,5వ సెమిస్టర్ పరీక్షల కోసం కొత్త ఆన్లైన్ ఫీజు మాడ్యూల్‌ను ప్రవేశపెట్టినప్పటి నుంచి అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు.ఈ సాంకేతిక లోపాలు కొనసాగుతున్నప్పటికీ, విశ్వవిద్యాలయం ఫీజు చెల్లింపులకు చాలా తక్కువ గడువు మాత్రమే ఇవ్వడం అన్యాయం అని అమృత్ తేజ అన్నారు.

మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన మంత్రి

విశాలాంధ్ర-సంబేపల్లె: మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డిని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి శెట్టిపల్లి గ్రామం నర్సారెడ్డి గారి పల్లెలో ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.సంబేపల్లె మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకోవడంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయంలో ధైర్యంగా ఉండాలని ఆయనకు తెలియజేశారు ఆయన సోదరుడు మాజీ డిసిసిబి డైరెక్టర్ మల్లు విష్ణువర్ధన్ రెడ్డితో మాట్లాడారు. స్థానికంగా ప్రజా సమస్యలపై ఆరా తీశారు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు డా.లక్ష్మి ప్రసాద్ రెడ్డి మల్లు విష్ణువర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ నాయుడు, దుద్యాల విష్ణువర్ధన్ రెడ్డి శివారెడ్డి, నాగార్జున రెడ్డి, కుంచపు రెడ్డయ్య కేశవ పాల్గొన్నారు.

కడప పకృతి వనంలో విస్తృత కార్యక్రమాలు

నగర కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరానికి ప్రకృతి రమణీయం మూడవ డివిజన్ తిరుపతి బైపాస్ రోడ్డులో పకృతి వనమును బుధవారం నగర కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి పరిశీలించారు. అందులో భాగంగా పకృతి వనంలో నెలకొని ఉన్న సమస్యలను ఏడిహెచ్ నాగమణిని అడిగి తెలుసుకున్నారు. ఏవేని చెట్లు ఎండిపోయిన, చనిపోయిన చెట్ల స్థానంలో రీ ప్లాంటేషన్ చేయవలెనని, ఆదేశించారు. పకృతి వనం చుట్టూ ఫైర్ కాకుండా గ్రాస్ కటింగ్ వెలుపల బయట మొక్కల చుట్టూ చేయవలెనని, ఆకర్షనీయమైన నెమలి ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, ఈఈ ధనలక్ష్మి, ఏడి హార్టికల్చర్ నాగమణి, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అపద్దాలు చాలించి అభివృద్ధిపై ద్రుష్టి పెట్టాలి

టిడిపి నేతలపై వైసిపి మైనారిటీ నేతల ధ్వజం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టిడిపి నాయకులు అవాస్త వాలు చెప్పడం మానుకొని అభివృద్ధి పై దృష్టి పెట్టాలని నార్త్ జోన్ మండల అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ అలీ అక్బర్, చాక్లెట్ గౌస్‌లు హితవు పలికా రు. గురువారం కడపలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్‌బి అంజాద్ భాషా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. ఇప్పుడున్న పరిస్థి తుల్లో తెలుగుదేశం పార్టీ అబద్ధాలు చెప్పే వారికే పెద్దపీట వేస్తోందని ఆరోపించారు. అక్రమాలు అవినీతి, అబద్ధాలు చేసే వారే టిడిపిలో ఎక్కువగా ఉన్నారని అన్నారు. 2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ ఎంత అభివృద్ధి చెందిందో అధికారులను అడిగి తెలుసుకో వాలని హితవు పలికారు. ఆ తప్పుడు వార్తలని నిజమని ఎమ్మెల్యే మాధవి రెడ్డి నోటికి వచ్చినట్టు రెచ్చగొట్టడం సబబు కాదని హితవు పలికారు. కడపను అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. కార్పొరేషన్ 15 ఫైనాన్స్ నిధులతోనే కడపలో అరకొర రోడ్లు వేస్తున్నారు తప్ప చంద్రబాబు నుంచి ఒక్క పైసా తేలేదని విరుచుకుపడ్డారు. ఈ సమావేశంలో అలీ అక్బర్ గౌస్ బాషా చాక్లెట్ జిలాన్ అజ్మతుల్లా అహ్మద్ సలీం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ :ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేయించుకుని ఆర్థికంగా మానసికంగా చితికి పోయి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ , కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని విపిఆర్ ఖండ్రిక కు చెందిన దాసరాజు సుబ్బలక్ష్మమ్మకు 84,569, కొండూరు తులశమ్మ కు 10,000, చియ్యవరం గ్రామానికి చెందిన మద్దిన హసినికి కి 27,684, శెట్టిగుంట పెద్దపాడు కు చెందిన మర్రిపల్లి అరవింద్ కుటుంబానికి 23,795, లక్ష్మిగారిపల్లికి చెందిన కేసంశెట్టి వెంకటరమణకు 53,500,ఓబనపల్లి పంచాయితీ లోని సింగిరివారిపల్లి గ్రామానికి చెందిన దాసరి సౌభాగ్యకు రూ. 23,400చెక్‌లను తీసుకుని స్వయంగా భాదితుల నివాసాలకు వెళ్లి అప్యాయంగా పలకరించి చెక్‌లను అందజేసి వారిలో సంతోషాన్ని నింపారు. ఈ కార్యక్రమం లో బత్తిన వేణుగోపాల్ రెడ్డి,నరసింహ,జి పుష్పలత,కె విజయానంద గజపతివర్మ,డి విజయవర్మ,మద్దిన గిరి నాయుడు, సుబ్బరాఘవులు, ఎన్ఎస్ఆర్,మాజీ మండలాధ్య క్షులు సినిగి వెంకట్రామయ్య,అంకిశెట్ట మణి,జి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

నిమ్మనపల్లి మార్కెట్ యార్డును అందుబాటులోకి తెస్తా

మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరాం రాయల్

విశాలాంధ్ర- నిమ్మనపల్లె : నిమ్మన పల్లి మండలంలో నిరుపయోగంగా ఉన్న మార్కెట్ యార్డ్ భవనాన్ని, స్థలాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తామని మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరామ రాయల్ అన్నారు. గురువారం నిమ్మనపల్లి మండలంలో ఆయన పర్యటిస్తూ మార్కెట్ స్థలాన్ని పరిశీలించారు. గతంలో నిమ్మనపల్లె మార్కెట్ రైతులతో కళకళలాడుతూ ఉండేదని, నేడు అటువంటి మార్కెట్ రైతులు లేక విలవిలలాడుతున్నాదని ఆవేదన చెందారు. గత ప్రభుత్వం ఈ మార్కెట్ యార్డును నిర్వీరామం చేసిందన్నారు. మదనపల్లె నిమ్మనపల్లె రామ సముద్రం మండలాలలోని రైతులకు గిట్టుబాటు ధరలను మార్కెట్లో కల్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మదనపల్లి మార్కెట్ యార్డులో రైతులకు విశ్రాంతి భవనాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఖాసింఖాన్, అప్రోచ్, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్లకు పెట్టే ఖర్చు కార్మికుల వేతనాలు పెంచేందుకు ఎందుకు ఉపయోగించరు? :ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలు పెంచేందుకు ముందుకు రాని ప్రభుత్వాలు స్మార్ట్ కిచెన్‌ల పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేయటం ఏమిటని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు ఎస్ చాంద్‌బాషా ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక హోచ్మిన్ భవన్‌లో ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (ఎఐటియుసి) నాయ కులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు కార్మికులకు రూ. 10 వేలు వేతనం, ప్రతి నెలా 5వ తేదిలోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని, గ్యాస్ ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చెయ్యాలని, పెండింగ్ లో ఉన్న 2 నెలల వేతనాలు బిల్లులు ఇవ్వాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ. 20కు పెంచాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని, వంటచేసేటప్పుడు అగ్నిప్రమాదానికి గురైనటు వంట వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కామాక్షమ్మ సులోచనమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ మేరీ కార్యదర్శి లీలావతిలు పాల్గొన్నారు.

రైతులకు అన్ని విధాల అండగా ఉంటాం:ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర- నిమ్మనపల్లె :మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ భాష గురువారం మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరాం రాయల్ తో కలసి నిమ్మనపల్లి మండలంలో పర్యటించారు. స్థానిక కూటమి నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా పట్టణంలోని తవళం క్రాస్ కూడలి వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ (ఏపీ మాస్) వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో రైతులు సంఘాలుగా ఏర్పడి వ్యవసాయ విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాన్ని నిర్వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. ఈ కేంద్రం ద్వారా అతి తక్కువ ధరకే రైతులకు అవసరమైన ఎరువులను విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ కేంద్రాలను మదనపల్లె, నిమ్మనపల్లె ప్రాంతాలలో కూడా విస్తరించడానికి సహకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మోడల్ హై స్కూల్ ను తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణము ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, ఆర్ జే వెంకటేష్, రాజన్న, రెడ్డప్ప రెడ్డి, సుధాకర, సుధాకరరావు, శ్రీపతి, మల్లప్ప, జగదీష్, ఏపీ మాస్ సీఈఓ స్వరూప రాణి, డైరెక్టర్లు శంకర రెడ్డి, వాసుదేవ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుమిత్రమ్మ, లక్ష్మీదేవి, సిబ్బంది జ్యోతి, షాజియా ఖానం, తాసిల్దార్ తపస్విని, ఏవో రమేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు, ఎంఈఓ పద్మావతి, ప్రిన్సిపల్ ప్రియదర్శిని, ఏపిఎం మురళి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీ సాయి నారాయణ సేవ ట్రస్టు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-వాల్మీకిపురం : స్థానిక శ్రీసాయి నారాయణ సేవ ట్రస్టు తరుపున మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రికి ఉచితంగా రెండు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి మాలతికి అందజేశారు. ప్రభుత్వాసుపత్రికి వచ్చే నిరుపేదల వైద్యం కోసు ఈ ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను ఉపయోగించాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాలతి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆసుపత్రికి వచ్చే నిరుపేదల ఆరోగ్యల కోసం ఉపయోగించే కాన్సంట్రేటర్లను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు గౌతమి, సూపర్వైజర్ సుధాకర్, నాయకులు చింతల ఆనందరెడ్డి, ఉపసర్పంచి కేశవరెడ్డి, రమణారెడ్డి, అసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం : పోటీ పరీక్షల్లో రాణిస్తేనే విద్యా ర్థులకు, యువతకు మునుముందు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్థానిక గ్రంథాలయాధికారి రమాపతి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సంద ర్భంగా గురువారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో ముగింపు సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు వసుంధర, రాధ, శైలజ, పురుషోత్తం, ఖాన్, భరత్, ఖాదర్ బాషా, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దాల్మియా రైతుల సమస్యలపై చలో కలెక్టరేట్..సిపిఐ కార్యదర్శి ప్రసాద్

విశాలాంధ్ర- మైలవరం : మండలంలోని చిన్న కొమెర్ల వద్ద నిర్మించబడిన దాల్మియా సిమెంట్ పరిశ్రమకు భూములు ఇచ్చిన రైతులకు నష్టం కలిగిస్తోందని ఆరోపించారు. దుగ్గనపల్లి, నవాబుపేట, తలవంచి పట్నం, చిన్న కొమెర్ల, పెద కొమెర్ల ప్రజలు దుమ్ము, దూళి, పొగతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జమ్మలమడుగు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం చలో కలెక్టరేట్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సిమెంటు ఫ్యాక్టరీ వల్ల ఆ ప్రాంతాలకు అభివృద్ధి దాల్మియా యాజమాన్యం ఉద్యోగాలు తక్కువ మందికి ఇచ్చారని ఆరోపించారు. బ్లాస్టింగ్ వల్ల ఇల్లు పగుళ్లు రావడం, దుమ్ము, దూళి వల్ల అనారోగ్యం బారిన పడాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలన్నింటిపైన ఈనెల 24వ తేదీన చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని కావున దాల్మియ బాధిత రైతులందరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కృష్ణ, వెంకటరమణ, ముని రెడ్డి, పవన్, రంగనాయకులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పక్కా గృహాలకు అర్హులను గుర్తించండి:హౌసింగ్ పిడి రమేష్ రెడ్డి

విశాలాంధ్ర- నిమ్మనపల్లె: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మంజూరు చేయనున్న పక్కా గృహాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని అన్నమయ్య జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కంభం రమేష్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మదనపల్లె హౌసింగ్ డీఈఈ దీన్ దయ్యాల్ రాజుతో కలసి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పక్కా గృహాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారి చేత దరఖాస్తు ప్రక్రియను ఈనెల 30వ తేదీ లోపు పూర్తి చేయించాలన్నారు. గుర్తించిన లబ్ధిదారుల చేత త్వరి తగతిన గృహం కొరకు దరఖాస్తు ప్రక్రియను 30వ తేదీ లోపు పూర్తి చేయించాలన్నారు. హౌసింగ్ ఏఈ అమర్నాథ్, ఇంజనీరింగ్ సహాయకులు వరప్రసాద్, మమత, బాలాజీ, అర్జున్, తస్లీమా, పురుషోత్తం పాల్గొన్నారు.

ఆన్లైన్ ద్వారానే పంచాయతీ ట్యాక్సులు చెల్లింపులు జరగాలి

విశాలాంధ్ర-వాల్మీకిపురం : మండల పరిధిలోని 16 పంచాయతీలలో ఇకపై స్వర్ణ పంచాయతీలలో భాగంగా ఇంటిపన్నులు, కొళాయి పన్నులతో పాటు ఇతర వాణిజ్య పన్నుల చెల్లింపులన్నీ ఆన్లైన్ ద్వారానే జరగాలని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ అన్నారు గురువారం వాల్మీకిపురం మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం 16 పంచాయతీలకు చెందిన కార్యదర్శులతో పంచాయతీలలో పెండింగ్ బకాయిలపై సమీక్ష నిర్వహించి, 2021-2025 ఏడాదికి సంబంధించి పెండింగ్ బకాయిలను త్వరిత గతిన వసూళ్లు చేపట్టి పంచాయతీల అభివృద్ధికి తోడ్పడే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్, 16 పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థల ఆక్రమణకు యత్నం :అడ్డుకున్న సిపిఐ

విశాలాంధ్ర- మైలవరం : మండలంలోని వేపరాల గ్రామంలోని 11వ వార్డులో ప్రభుత్వంకు సంబంధించిన ప్లాట్ నెంబర్ 80, 81లో వున్నా పది సెంట్ల స్థలంను ఆక్రమించాలని కొందరు ముళ్లకంపను తొలగిస్తుండటంతో స్థానిక ప్రజలు సిపిఐ మండల కార్యదర్శి కృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కృష్ణ సిపిఐ నేతలతో కలిసి ఆక్రమణను అడ్డుకొని తహసీల్దార్ లక్ష్మీనారాయణ దృష్టికీ తీసుకెళ్లారు. వెంటనే తహసీల్దార్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వ స్థలము అని బోర్డు వున్నా ఎలా ఆక్రమణకు ప్రయత్నిస్తారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సిపిఐ నేతలు మాట్లాడుతూ తహసీల్దార్ నిర్లక్ష్యం వల్లె ప్రభుత్వ స్థలాలు, భూములు ఆక్రమణకు గురైతున్నాయని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలను భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కృష్ణ, సహాయ కార్యదర్శి మునిరెడ్డి, సహాయ కార్యదర్శి వెంకటరమణ, మధు, సుబ్బన్న, రంగనాయకులు, చేనేత సంఘం నాయకులు శ్రీనివాసులు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు చక్కని వేదికలు

వారోత్సవాల ముగింపులో డాక్టర్ మునిగోపాలకృష్ణ

విశాలాంధ్ర- మదనపల్లె : విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు చక్కని వేదికలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మునిగోపాల కృష్ణ పేర్కొన్నారు. మదనపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి ఆధ్వర్యంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ, డాక్టర్ వై.ఎస్ మునిరత్నం, మరసం ప్రధాన కార్యదర్శి యుగంధరాచారి, బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, ప్రముఖ మోటివేటర్ స్పెషలిస్ట్ రామ్మూర్తి, హరినాథ్ రెడ్డి, ప్రముఖ

కవయిత్రి సురభి హేమలత, విశ్వహిత డిగ్రీ కళాశాల అధ్యాపకులు ముస్తాక్, విశ్రాంత ఉపాధ్యాయుడు రెడ్డెప్ప, జగన్మోహన్, హరినాథ్ రెడ్డి, రాఘవేంద్రలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా మేధాశక్తిని పెంపొందించుకోవచ్చునని, జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని అందించడంతో పాటు మేధస్సును పెంచుకోవడానికి గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మదనపల్లి శాఖ గ్రంథాలయ అధికారిణి వసంతకుమారి పాఠకులకు అందుబాటులో ఉండడంతో పాటు అన్నివిధాలా సహకరిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నా రన్నారు. గ్రంథాలయంలో పుస్తక పఠనానికి ఆసక్తిగా ముందుకు వచ్చే విద్యార్థులకు సభ్యత్వ రుసుమును చెల్లిస్తానని బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ డైరెక్టర్ కోటిరెడ్డి ప్రకటించారు. వారం రోజుల పాటు జరిగిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు బహు మతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు.

రైతు విభాగం జనరల్ సెక్రటరీగా ద్వారకనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : వైసీపీకి వీరవిదేయునిగా ఉంటూ, దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా ఉన్న చెన్నూరుకు చెందిన చిల్లంకూరు ద్వారకనాథ్ రెడ్డికి జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రటరీగా నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానని, అందర్నీ కలుపుకొని పార్టీని ముందుకు తీసుకుపోయేందుకు నాయ కులతో పనిచేస్తానని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మీద నమ్మకంతో పనిచేస్తామని అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికి, కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పోచం రెడ్డి నరేన్ రామాంజల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలంలో నా ఉన్నతిక సహకరిస్తున్న మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డికి, మండల నాయకులకు ధన్యవాదాలు ఆయన తెలిపారు.

ఘనంగా బాస్ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర- మదనపల్లె : భారతీయ అంబేద్కర్ సేన (బాస్) 14 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, గురు వారం స్థానిక బెంగళూరు రోడ్డులోని అంబేద్కర్ ప్రాంగణం వద్ద ఘనంగా ప్రారంభమయ్యాయి. బాస్ జాతీయ కన్వీనర్ పీటీయం శివప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఉలగనాథన్ గణపతితో కలిసి బాస్ జెండాను ఎగురవేసి, వేడుకలు ప్రారంభించారు. అనంతరం బాస్ శ్రేణులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ డిసెంబర్ 20, 21 తేదీల్లో విజయవాడలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాస్ కేంద్ర కమిటీ సభ్యుడు కె.వి. రమణ, రాష్ట్ర అధ్యక్షుడు యు. గణపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. దొరస్వామి, కోశాధికారి నీరుగట్టి రమణ, అధికార ప్రతినిధి ముత్యాల మోహన్, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ లతో పాటు స్థానిక బాస్ నాయకులు జి.వి. రమణ, సొన్నికంటి రెడ్డెప్ప, వై. గంగాధర్, తలారి కృష్ణ, క్రాంతి, జి. గంగులప్ప, శశిధర్, ఇర్ఫాన్, రెడ్డిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా సచివాలయం.. లక్షల ధనం వృధా.!

విశాలాంధ్ర-రామసముద్రం : మండలంలోని ఆర్ నడుంపల్లి సచివాలయం అసంపూర్తిగా మిగిలిపోయింది. గ్రామ నడిబొడ్డున సచివాలయం పాల కేంద్రం అసంపూర్తిగా మిగిలిపోయి లక్షల ధనం వృధాగా మారింది ప్రస్తుతం సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యాలయంలోని విధులు నిర్వహిస్తున్నారు లక్షలు ఖర్చు చేసి 70% పైగా భవనాలు పూర్తి అయ్యాయి మిగిలిన దాని పరిస్థితి అగమ్య గోచరంగా మారింది కాంట్రాక్టర్కి బిల్లులు వచ్చాయా లేదా అనేది చెప్పే వారే లేరు గత వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయాలు తీసుకొచ్చింది అయితే అవి కొన్నిచోట్ల పూర్తి కాగా మరికొన్ని చోట్ల అసంపూర్తిగానే మిగిలిపోయాయి ప్రస్తుత ప్రభుత్వం స్పందించి వాటిని పూర్తి చేస్తుందా లేదా అని వేచి చూడాల్సిందే.

యాంటీబయాటిక్స్ అవసరాన్ని బట్టి వినియోగించుకోవాలి- డాక్టర్ లక్ష్మీప్రసాద్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు అవసరాన్ని బట్టి యాంటీబయాటిక్స్ ఔషధాలు వినియోగించుకోవాలని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ సూచించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ డి.లక్ష్మీ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏఎంఆర్ యొక్క గ్లోబల్ ప్రభావం, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, నివారణ చర్యలపై విశ్లేషణాత్మకంగా అవగాహన కల్పించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న అనారోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా అర్హత ఉన్న వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె.రెడ్డయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విరూపాక్షేశ్వర స్వామికి వెండి ముఖావాడ వితరణ

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: స్థానిక పార్వతీ సమేతవిరూపాక్షేశ్వర స్వామికి ఆరు లక్షల విలువచేసే వెండి ముఖావాడ, నాగ భరణం స్వామివారికి బహుకరించారు. పి టి యం వాస్తవ్యులు సనగరం పట్టాభి రామయ్య కుమారుడు లండన్ లో ఉంటున్న సనగరం లక్ష్మి, నరసింహ శర్మ, సాయి కృష్ణ, శ్వేత దంపతులు ఆలయానికి విరాళంగా ఇచ్చారు.

మిట్స్ ను సందర్శించిన బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు

విశాలాంధ్ర-మదనపల్లె: యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని ఒహాయో లో గల బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నీ కె రోజర్స్, అడ్వకేట్ డాక్టర్ సాంద్ర ఎర్ల్, ప్రోవోస్టు అండ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి క్రోవి, వైస్ ప్రోవోస్టు ఫర్ అకడమిక్ అఫైర్స్ డాక్టర్ రామ్ వీరపనేని, డాక్టర్ వాయిల్ మోక్తర్, డీన్-ఆర్కిటెక్చర్ అండ్ అప్లైడ్ ఇంజనీరింగ్ లు మిట్స్ యూనివర్సిటీ ను సందర్శించారు. కార్యక్రమంలో బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నీ కె రోజర్స్ మాట్లాడుతూ బౌలింగ్ గ్రీన్ విశ్వవిద్యాలయం 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగినదని, ఒకే కళాశాలతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం, ప్రస్తుతం ఎనిమిది కళాశాలల ద్వారా 200 కంటే ఎక్కువ అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులను, మాస్టర్స్ నుండి పీహెచ్‌డీ వరకూ 75 గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తోంది అని అన్నారు. ఈ సందర్భన మిట్స్ యూనివర్సిటీ మరియు బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం, రెండు సంస్థల మధ్య విద్యా సహకారాన్ని పెంపొందించడం, స్టూడెంట్ ఎక్సచెంజ్ మరియు ఎం.ఎస్ వంటి ఉన్నత విద్యా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం, భవిష్యత్ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయుటకు అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు ఆయన అన్నారు. ఛాన్సలర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నీ కె రోజర్స్ సంతకాలు చేసారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి,. యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్, ట్రేనింగ్ అండ్ ప్లేసెమెంట్ హెడ్ వేణు చౌదరి, డీన్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ శ్రీమంత్ బసు మరియు సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు. విజయ లక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

సెక్రెటరీ కుమార్ రెడ్డి చొరవతో జాక్పాట్లు నియంత్రణ..రైతులు హర్షం

విశాలాంధ్ర-గుర్రంకొండ: టమాటా మార్కెట్ యార్డులో గత కొన్ని సంవత్సరాల జాక్పాట్ విధానంతో రైతుల నష్టపోయేవారు అయితే పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలతో సెక్రెటరీ కుమార్ రెడ్డి వైస్ చైర్మన్ నౌషాద్ అహ్మద్ చొరవతో రైతుల తో వ్యాపారస్తులతో చర్చించి జాక్పాట్ విధానాన్ని రద్దు పరిచారు. గతంలో నూటికి 20 క్రేట్స్ ఉచితంగా వ్యాపారులకు రైతులనుంచి అందించేవారు. ఈ విధానంతో రైతులు పూర్తిగా నష్టాల బాట పట్టేవారు అంతేకాకుండా వందకు పది రూపాయలు చొప్పున 1000 కి 100 రూపాయలు వేలం పాటలో ధర తగ్గించేవారు. ఈ విధానాలని నిర్మూలించాలని వైస్ చైర్మన్ నౌషాద్ అహ్మద్, సెక్రెటరీ కుమార్ రెడ్డి పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా టమాటా మార్కెట్ యార్డ్ లో కమిటీ పని చేయాలని ఆదేశించడంతో ఈ నిర్ణయాన్ని తీసుకొని అమలుపరిచారు. ఆశాజనకమైన ధరలు నిలకడగా ఉండడంతోపాటు జాక్పాట్ విధానాన్ని రద్దు పరచడంతో రైతులలో సంతోషం వ్యక్తపరుస్తున్నారు. ఈ విధానాన్ని ఇలాగే కొనసాగించాలని రైతులు కోరుతున్నారు మరోపక్కల శాసనసభ్యులు నల్లారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భయా రెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మాటల్లో వాస్తవం లేదు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని బుధవారం కడప జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పడంలో ఏ మాత్రం వాస్తవం లేదు .ఇవి పచ్చి అబద్దాలని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లు ఉంది ముఖ్యమంత్రి ధోరణి అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రధానమైన మూడు హామీలు ఇంతవరకు అమలుకే నోచుకోలేదన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసగించింది .వాస్తవాలు ఇంత స్పష్టంగా కనిపిస్తూ ఉంటే ముఖ్యమంత్రి సూపర్ స్టిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని ,ఎన్నికల హామీలను అన్నిటిని అమలు చేశామని చెప్పడం విడ్డూరం కాక మరేమిటి అని తులసి రెడ్డి ప్రశ్నించారు.

ఉపాధ్యాయ సమస్యల కోసం టిఎన్‌యుఎస్ నిత్య పోరాటం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఉపాధ్యాయ సమస్యల కోసం నిత్యం (టిఎన్‌యుఎస్) తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య పేర్కొన్నారు. గురువారం ఏపీ మోడల్ స్కూల్, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల పాఠశాల, దిన్నెపాడు, జాంద్రపల్లి హైస్కూల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ మధ్యకాలంలోనే ఒక డిఏ ఇచ్చిందని మరిన్ని డి.ఏ.లు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వీరాంజనేయులు, ట్రెజరీ సుధాకర్ నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పలుచూరి ఆంజనేయులు, సంక రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-గాలివీడు: మండల పరిషత్ సమావేశ మంది రంలో స్థానికీకరించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యా లు (ఎల్ఎస్డీజీ)లోని థీమ్-5 "పరిశుభ్రత మరియు పచ్చదనంతో కూడిన పంచాయతీ - క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్" పై మూడు రోజుల శిక్షణా తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులకు, పరిశుభ్రత, పారిశుధ్యం,పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణతో పాటు పచ్చదనం పెంపు వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో మంచి పారిశుధ్య చర్యలు తీసుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్ల నాటకం,కాలనీ-వీధుల పరిశుభ్రత నిర్వహణ వంటి కీలక అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళీశ్వర్, మండల ఉపాధ్యక్షులు మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రతపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పెద్దతిప్ప సముద్రం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ ఆధ్వర్యంలో సర్పంచులు, కార్యదర్శులకు పచ్చదనం పరిశుభ్రతపై గురువారం శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం, పచ్చదనం పెంపొందించడం పై సర్పంచులకు అవగాహన కల్పించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కలిసికట్టుగా పని చేయాలన్నారు. శుక్రవారం గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ కార్డులు, ఎం ఆర్ సి శిక్షణ జరుగుతుంది. శనివారం ఎస్ హెచ్ జి సభ్యులు, వి ఏ ఓ సభ్యులకు శిక్షణ తరగతులు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో డిప్యూటీ ఎంపీడీవో ప్రతాపరెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయితీ కార్యదర్శు లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం..టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర- మైలవరం : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగులోని టిడిపి కార్యాలయంలో 60 మంది లబ్ధిదారులకు రూ.21,19,232 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నేతలు కొండయ్య యాదవ్, సూర్య పెద్దిరాజు యాదవ్, మైలవరం మండల కన్వీనర్ చిన్న పాపిరెడ్డి, వద్దిరాల క్లస్టర్ ఇంచార్జ నీలికంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన బిటెక్ రవి దంపతులు

విశాలాంధ్ర-పులివెందుల: కడప ఎయిర్ పోర్ట్‌లో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబును టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి ఆయన సతీమణి పులివెందుల జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పలు ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు గారు, 'వచ్చే నెలలో కచ్చితంగా పులివెందులకు వస్తాను, సమస్యలన్నీ పరిష్కరిస్తాను' అని హామీనిచ్చినట్లు బిటెక్ రవి తెలిపారు.

కష్టపడే వారికే పదవులు: సీఎం

విశాలాంధ్ర-పులివెందుల: టిడిపిలో కష్టపడే వారికి పదువులు లభిస్తాయని సీఎం చంద్రబాబు చెప్పినట్లు ఆ పార్టీ కడప పార్లమెంటు కన్వీనర్ బొజ్జా మైసూరారెడ్డి తెలిపారు. కమలాపురం విచ్చేసిన సీఎంను ఆయన కలుసుకున్నారు. పార్టీలో ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనాలని చంద్రబాబు తెలిపారన్నారు. అలాగే కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని వివరించారన్నారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపుతో పాటు పదవులు ఉంటాయన్నారు. త్వరంలో నియోజకవర్గ పరిధిలో పదువులను భర్తీ చేస్తామని, పార్టీ కోసం అంకితభావంతో సేవలందిస్తున్న తనను సీఎం అభినందించారన్నారు.

గ్రంధాలయంలో విజేతలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో 58 వ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా వైకోట లైబ్రేరియన్ ఎం సుధాకర్ అద్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు చిత్రలేఖనంలో 3,4,5 తరగతులకు చెందిన ఎం పనిషకు ప్రథమ,బి ఋషికుమార్‌కు ద్వితీయ,బి దివ్యకు తృతీయ,6,7,8 విద్యార్దులకు హరణి కి ప్రథమ,ఇ లక్ష్మీపార్వతికి ద్వితీయ,డి వర్షిణికి తృతీయ,9,10 తరగతుల విద్యార్థులకు బి స్నేహకు ప్రథమ,ఎస్ సపాకు ద్వితీయ,ఎన్ అఖిలకు తృతీయ బహుమతులను గురువారం విశిష్ట అతిథులచే ప్రదానం చేసి అబినందించారు.ఈ కార్యక్రమంలో వైకోట ఎంపిటిసి పటం సుబ్రమణ్యం,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కమతం నాగరాజు, మాజీ సర్పంచ్ అడపాల బాలాజీ,జడ్పి హైస్కూల్ హెచ్ఎం దినష్ కుమార్ రెడ్డి,సిద్దార్ధ యుపి స్కూల్ కరస్పాండెంట్ మహదేవయ్య, ఉపాద్యాయులు హరిత,గ్రామ పెద్దలు బి చలపతి,వెంకటయ్య, లక్ష్మికర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విశిష్ఠ అతిథులను పండుగ వాతావరణంలో ధుశ్యాలవాలతో ఘనంగా సత్కరించామని లైబ్రేరియన్ ఎం సుధాకర్ తెలిపారు.

ఆర్టీపీపీని సందర్శించిన పబ్లిక్ సెక్టార్ కమిటీ

- పరిశ్రమలోని పలు విభాగాలను పరిశీలించిన సభ్యులు - తెలుగు శాసనాలను కాపాడాలని వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టును రాష్ట్ర అసెంబ్లీ కమిటీ చైర్మన్ ఆముదాలవలస ఎమ్మెల్యే రవికుమార్ నేతృతత్వంలో కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీపిపిలోని స్టేట్ గెస్ట్ హౌస్ నుంచి నేరుగా 600 మెగా ప్లాంట్‌ను సందర్శించారు. అక్కడ ఈఎస్పీ పవర్ జనరేషన్ చీమిని తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఈఎస్పీలో పవర్ జనరేషన్ సంబంధించి విషయాలను అక్కడ ఉన్న ఏపీ జెన్కో డైరెక్టర్ అశోక్ కుమార్ రెడ్డి ఆర్టిపిపి సీఈ వాసుదేవరావు వివరించారు. అనంతరం అక్కడి నుంచి కోల్ ప్లాంట్ ను సందర్శించారు. కోల్ పవర్ జనరేషన్ కోసం ఏ విధంగా సరఫరా అవుతుంది, వ్యాగిన్లు విధి

విధానాలను వాటిని పరిశీలించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్టీపిపి పరిపాలన విభాగము కార్యాలయంలో ఉన్న మీటింగ్ హాల్ నందు పవర్ జనరేషన్‌కు సంబంధించి వివరాలను తెలియజేశారు. అక్కడ నుంచి గెస్ట్ హౌస్ వెళ్లి అక్కడ కమిటీ సభ్యులైన వారు మొక్కలు నాటారు. ఈ కమిటీలో ఆముదాలవలస ఎమ్మెల్యే రవికుమార్ పామూరు ఎమ్మెల్యే వి. కుమార్ రాజా, కడప ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే కే రంగారావు, పి గన్నవరం ఎమ్మెల్యే జి.సత్యనారాయణలు పాల్గొన్నారు. ఏపీ జేన్కో డైరెక్టర్ అశోక్ కుమార్ రెడ్డి ఆర్టిపిపి సీఈ వాసుదేవరావు ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కృష్ణయ్య, విజిలెన్స్ సిఐ నారాయణ యాదవ్, కలమల్ల ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి, ఎస్‌పిఎఫ్ ఆర్ఐ రమేష్ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలవల గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు వారి సమస్యల పైన అసెంబ్లీ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. కలమల్లలో ఉన్న తెలుగు శాసనాలను కాపాడాలని వాటిని భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కలమల్ల గ్రామస్తులు కమిటీ సభ్యులకు విన్నవించారు. అనంతరం ఈ ప్రాంత ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను కూడా స్వీకరించారు. కాగా ఆర్‌టిపిపి సమీపంలోని కలమల్ల గ్రామానికి చెందిన పలువురు స్థానికులు 10 డిమాండ్లతో కూడిన ఓ వినతి పత్రాన్ని కమిటీ చైర్మన్ కి అందజేశారు.

నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏడిపై చర్యలు తీసుకోవాలి

- చేనేత కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-మైలవరం: మండలంలోని దొమ్మ నంద్యాల గ్రామానికి పర్యటనకు వచ్చిన జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పిచ్చేశ్వర రావుకు చేనేత కార్మికుల సమస్యలపై గురువారం ఉదయం వినతి పత్రాన్ని ఇవ్వబోగా స్వీకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో రాష్ట్ర చేనేత కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దొమ్మర నంద్యాల, వేపరాల గ్రామాలలో ఉన్న చేనేత కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ముద్ర లోన్లు చేనేత సహకార సంఘాలకు రావలసిన నిధుల విడుదల విషయమై మాట్లాడుతుంటే నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తూ, వినతి పత్రంను స్వీకరించకుండా వాహనంలో వెళ్లిపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చేనేతల సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన జిల్లా ఉన్నతాధికారి వ్యవహారం ఇలా ఉంటే మండల స్థాయిలోని అధికారుల వ్యవహార శైలి ఎలా ఉంటుందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ నిర్లక్ష్య వైఖరి పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానున్నట్లు లక్ష్మీనారాయణ తెలిపారు. ఏపీ చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు వెంకటరమణ చేనేత కార్మికులు నాగేంద్ర పవన్ ధనుష్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో ఏకాగ్రత పెరుగుతుంది: నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: పుస్తక పఠనంతో ఏకాగ్రత సృజనాత్మకత పెరుగుతుందని ప్రముఖ డాక్టర్ ఎంఎల్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగులోని గ్రంథాలయంలో గురువారం సాయంత్రం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు జరపడానికి ప్రధాన కారణం ప్రజలలో పుస్తక పఠనం ప్రాముఖ్యతను తెలియజేయడం మరియు లైబ్రరీల వినియోగాన్ని ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. సభాధ్యక్షులు మిరియాల శివ గణపతి మాట్లాడుతూ పుస్తక పఠనం వలన పదజాలం పెరగడం, జ్ఞానం సంపాదించడం, సృజనాత్మకత పెరగడం, మానసిక ఆరోగ్యం మెరుగుపడటం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని పుస్తకాలు విభిన్న సంస్కృతులు, చరిత్రలు, జీవనశైలుల గురించి తెలుసుకోవడానికి సహాయపడతాయని తెలిపారు. అనంతరం కవి, రచయిత దర్పణం శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతు పుస్తకం హస్త భూషణం అంటారని దానికి అర్థం పుస్తకం మన చేతికి ఆభరణం వంటిదని తెలిపారు.ఒక పుస్తకాన్ని చదవడం ద్వారా మనకు తెలియని విషయాలను గురించి తెలుసుకోని, మన భాషను మెరుగుపరచకోవడం జరుగుతుందని తెలిపారు. లైబ్రరియన్ నాదెండ్ల బాబ్జి, లైబ్రరీ అభివృద్ధి కమిటి కోశాధికారి అమీర్ భాష, కుండా భాస్కర్, సురేష్, బండి ఆత్మకూరు మనోహర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఓబులేసు, విజయహాసన్, తిరుపతి రెడ్డి, వివిధ పాఠశాల విద్యార్థులు, చదువరులు పాల్గొన్నారు.

22న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ బాలరాజు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-కడప: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా రాజంపేట పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ బాలరాజు ఈనెల 22 వ తేదీన పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి తిరుమల కన్వెక్షన్ లో ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు రాజంపేట ఐఎంఏ అసోసియేషన్ సీనియర్ వైద్యులు డాక్టర్ సుధాకర్, చెన్నయ్య తెలియజేశారు. గురువారం ఐఎంఏ సభా భవనంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ బాలరాజు ఎంపిక కావడం హర్షణీయం అన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రముఖ వైద్యులు హాజరవుతున్నట్లు తెలియజేశారు. రెండు రోజులపాటు వైద్యులకు వైజ్ఞానిక సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు వీరయ్య, విజయ్ కుమార్, శ్రీహరి, సునీల్, అనిల్, మధుసూదన్ రెడ్డి, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ధ్వజారెడ్డి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అప్యాయంగా కలసి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి అబిమానాన్ని చాటుకున్నారు. ధ్వజారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రజాసేవలో తిరుగులేని నాయకుడని కొనియాడారు. ధైర్యం, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారన్నారు. నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు.

ప్రభుత్వం ఇండ్లకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-సుండుపల్లె: రాష్ట్ర ప్రభుత్వం పీ ఎం ఏవై 2.0 ఆవాస్ యోజన పథకం క్రింద కొత్త ఇంటి నిర్మాణం కొరకు సొంత స్థలం ఉన్నవారికి కొత్తగా మంజూరు చేయడం జరుగుతుంది.స్థలం లేని వారికి కూడా ఆవాస్ ప్లస్ ఆవాస్ యోజన యాప్‌లో వారి వివరములు సచివాలయంలో మోదు చేయించుకోవాలని మండల అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ దరఖాస్తు చివరి తేదీ 30 వరకు మాత్రమే గడువు ఉంది ఈ అవకాశాన్ని ఇల్లు లేని నిరుపేదలు అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావాల్సిన ధ్రువపత్రాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, నివాస స్థల ధ్రువీకరణ /అనుబంధ పత్రం (సొంత స్థలం లేని వారు స్థలం లేదు అని పొందుపరచవలసి ఉంటుంది) కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఉండాలన్నారు.

పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందిస్తాయి: ఎంపీడీవో

విశాలాంధ్ర-కడప: విద్యార్థులు చిన్నత నం నుండే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటే జ్ఞానాన్ని పెంపొందిస్తాయని ఎంపీడీవో వరప్రసాద్ అన్నారు. గురువారం 58వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యను అభ్యసించే బాల బాలికలు తమ భవిష్యత్తు ప్రణాళికలో ఈ గ్రంథాలయం ఒక నిఘంటువుల ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని దాని ద్వారా ఉన్నత శిఖరాలు విద్యార్థులు చేరుకోవటానికి దోహదపడుతుందని అన్నారు. పుస్తక పఠనం బాల సాహిత్యం, ప్రముఖుల వ్యక్తుల జీవిత చరిత్రలు చదివి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను చూసి మానసిక ఉల్లాసం కొరకు లైబ్రరీని సంక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ రఘునాథరాజు, గ్రంథాలయ అధికారి రవిశంకర్ రాజు, ఏవో బాలస్వామి, ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు పాల్గొన్నారు.

చంద్రబాబు జిల్లా పర్యటన వల్ల ఒరిగిందేమీ లేదు

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సీఎం చంద్రబాబు పర్యటన వల్ల జిల్లా కు ఒరిగిందేమీ లేదని సీఎం పర్యటన కాదు.. చీకటి దొంగ పర్యటనలా ఉందనీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని వైసీపీ కార్యాలయం లో ఏర్పాటుచేసన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పర్యటన వచ్చి కొద్ది మంది వ్యక్తులను సెలక్ట్ చేసుకొని సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారన్నారు. రైతులకు ఏమి చేయబోతున్నాడో చెప్పలేదు. జిల్లాలో మహానాడు నిర్వహించినా కడప జిల్లాకు ఒక్క పని చేసింది లేదన్నారు. మహానాడు వేదికగా 15 రోజుల్లో ఉక్కు ఫ్యాక్టరీ పనులను ప్రారంభిస్తామని చెప్పి ఒక్క ఇటుక కూడా పెట్టలేదన్నారు. 7లక్షల మంది రైతులకు తగ్గించి, కౌలు రైతులకు ఇవ్వకుండా ఎగొట్టి అన్నదాత సుఖీభవ అమలు చేశానని చెప్పుకోవడానికి సిగ్గు ఉండాలన్నారు. జిల్లాలో తుఫాన్ కారణంగా నష్టపోతే రైతంగాన్ని ఆదుకున్న పాపాన పోలేదు. వ్యవసాయం దండగా అని చెప్పిన వ్యక్తి చంద్రబాబుఅన్నారు. కార్యక్రమంలో నాయకులు పాకా సురేష్, బండి నిత్యానంద రెడ్డి, ఇలియాస్ బిహెచ్, పులి సునీల్ కుమార్, డాక్టర్ నాగార్జున రెడ్డి, యానాదయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.